
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

జగిత్యాల జిల్లా వార్తలు

5★★

ఆదివారం 4 ఫిబ్రవరి 2024



కాంగ్రెస్ పాలన ఉన్నా లేకున్నా ఒక్కటే 7లో..

రైతులకు అన్యాయం జరగకుండా.. బైపాస్ రహదారి ఏర్పాటు చేయాలి 8లో..

ఎడారి బతుకులు



- సొంతూళ్లలో పనులు లేక గల్ఫ్ బాట
- అక్కడ పని ఒత్తిడి, ప్రమాదాలకు బలి
- నకిలీ ఏజెంట్ల చేతిలో చిక్కి మోసాలు
- అవగాహన, చైతన్యం కరువు
- పట్టించుకోని అధికారులు

జగిత్యాలలో కొద్ది నెలల క్రితం గల్ఫ్‌దేశాలకు పంపిస్తానని చెప్పి... పలువురి వద్ద నుంచి రూ. 9 కోట్లు వసూలు చేసిన ఏజంట్ మోసం చోటు చేసుకుంది. జగిత్యాల-ధర్మపురి రహదారిలో ఓ ఏజంట్ కన్సల్టెన్సీ ఏర్పాటు చేసుకొని విజిట్ విసాపై యూరప్‌లోని సైప్రస్ తీసుకెళ్లి కంపెనీలో వర్క్ పర్మిట్‌తో రూ. 1.50 నెల వేతనంతో పని కల్పిస్తానని నమ్మించి మోసాలకు పాల్పడ్డాడు. దీనికి ఆకర్శితులైన సుమారు 180 యువకులు ఒక్కొక్కరు రూ. 3 లక్షల నుంచి రూ. 4 లక్షల వరకు దాదాపుగా రూ. 9కోట్లు వరకు అ ప్పగించారు. సదరు ఏజంట్ బోర్డు తిప్పడంతో పోలీసు కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు. ఇప్పటికీ సమస్య పూర్తి స్థాయిలో పరిష్కారం కాలేదు.

మెట్‌పల్లిలో ఇటీవల గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మించి మోసాలకు గురిచేసిన ఓ ఏజెంట్ ఇంటి వద్ద బాధితులు ఇటీవల ఆందోళన చేశారు. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు చెందిన సుమారు 40 మంది నకిలీ వీసాలతో మోసపోయి లబోదిబోమంటున్నారు. గల్ఫ్ ఉద్యోగా లు ఇప్పిస్తామంటూ మాయమాటలు చెప్పి ఒక్కొక్కరి వద్ద నుంచి రూ. 80 వేల నుంచి రూ. 2 లక్షలు వరకు వసూలు చేసి విజిట్ వీసాలు అంటగట్టి మోసాలకు పాల్పడడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లికి చెందిన ఓ నకిలీ గల్ఫ్ ఏజంట్ గల్ఫ్ దేశాలకు పంపుతానని చెప్పి జగిత్యాల జిల్లాలోని పలువురు వద్ద నుంచి డబ్బులు వసూలు చేశారు. సుమారు ఆరుగురు వద్ద నుంచి రూ. 5 లక్షలు వసూలు చేసి ఉడాయించాడు. ఉపాధి కోసం గల్ఫ్ వెళ్తున్నామన్న ఆశతో డ బ్బులు చెల్లించి బాధితులు మోసపోయారు.

జిల్లాలోని కొడిమ్యాల, మల్యాల ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి తొమ్మి ది మందిని మలేషియా పంపుతానని మోసం చేసిన సంఘటనపై పోలీసు లకు గతంలో ఫిర్యాదు అందింది. నకిలీ విసాలు ఇవ్వడంతో మోసపోయా మని గుర్తించి బాధితులు బిక్కుబిక్కుమంటున్నారు.

- ఆంధ్రజ్యోతి, జగిత్యాల

కలల నరకం...

ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లాలనుకుంటున్న, వెళ్లిన ఎందరో జీవి తాలు చీకట్లో మగ్గుతున్నాయి. పొట్ట చేత పట్టుకొని గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారెందరో కన్నీటి కడలిలో మునిగి తేలుతున్నారు. నిత్యం ఎన్నో కు టుంబాలు రోడ్డున పడుతున్నాయి. లక్షలు వెచ్చించి ఏజం ట్ల మోసాలకు గురై మధ్యలోనే ఆగిపోయే వారు కొంద రైతే...మరికొందరిని ఇంటర్వ్యూల పేరుతో ఢిల్లీ, ముం బాయి, హైద్రాబాద్ వంటి నగరాలకు తీసుకెళ్లి వారిని అక్కడే వదిలి వచ్చే ఏజెంట్లు కూడా ఉన్నారు. కొందరైతే మహిళలను రోజుల తరబడి లాడ్జిల్లో ఉంచి మాయ మాటలు చెప్పి లొంగదీసుకుంటున్న సంఘటనలు సైతం ఉంటున్నాయని సంబంధిత వర్గాలు అంటున్నాయి. ఇంకొందరు టూరిస్టు వీసాలపై వెళ్లి గతిలేని పనులు చేస్తూ జీవచ్ఛవాల్లా బతుకుతున్నారు.

జగిత్యాల జిల్లా నుంచి ఉపాధి కోసం వేలాది మంది కువైట్, మస్కట్, సౌదీ అరేబియా, బెహ్రాయిన్, దుబాయ్, మలేషియా, సింగపూర్ వంటి దేశాలకు ఎక్కువగా వెళ్తున్నారు. ఆర్థికంగా కొందరు స్థిరపడినా ఎంతో మంది ఎండమావుల ఆశతో వెళ్లి అక్కడ నరకయాతన అనుభ విస్తున్నారు. ఏజెంట్ల మోసాలకు బలై పనులులేక చేయని నేరాలకు జైళ్లలో మగ్గు తున్న వారి సంఖ్య సైతం వందల్లోనే ఉందంటే పరిస్థితి అర్థమవుతోంది.

అంగడి బొమ్మల్లా...

కువైట్, సౌదీ, ఒమన్, ఖతార్ వంటి దేశాల్లో పని వాళ్లను, కార్మికులను సప్లయి చేసే కార్యాలయాలు ఉంటా యి. అక్కడి ఏజంట్లు ఇక్కడి ఏజంట్లు ఎక్కువ సం పాదన ఆశ చూపించి పేదవారిని వలలో వేసుకుంటు న్నారు. ఇక్కడి ఏజంటు ద్వారా ఆ దేశంలో అడుగు పెట్ట గానే వారి కార్యాలయాలకు తీసుకవెళతారు. అక్కడ వారు ఎవరి ఇంట్లో పని కుదిరితే వాళ్లు వచ్చి తీసుకెళ్తా రు. పని బాగుంటే పర్వాలేదు.. కానీ ఇబ్బందులు ఎదురైతే మాత్రం యజమాని తిరిగి తీసుకవెళ్లిన కార్యాలయానికే అప్పగించేస్తారు. ఎవరు వచ్చి పనికి తీసుకెళ్తారో తెలియక అప్పటి వరకు కార్యాలయాల వద్దే అంగడి బొమ్మలా ఎదురు చూడాల్సిన పరిస్థితి.

మరోవైపు ఉపాధి కోసం గంపెడా శతో గల్ఫ్ వెళ్లితే అక్కడ పనులు లేక చాలా మంది ఎడారుల్లో గొర్రెలు, ఒంటెల కాపరులుగా బతుకు తున్నారు. విదేశీ వ్యవహా రాల శాఖ ఆధ్వర్యంలో భారత రాయభార కార్యాలయాలు ఉన్నప్పటికీ అవగాహన లేక పోవడం తో సేవలు సద్వినియోగం చేసుకోవడం లేదు. భారతదేశానికి చెందిన వారికి సహాయం చేయడం, విపత్కర పరిస్థితుల్లో ఆదు కోవడం, స్వస్థలాలకు పంపిం చడంలో చొరవ చూపడం వంటివి రాయబార కార్యాల యాల విధి. వీటిని విస్తృత పరిచి అన్ని గల్ఫ్ దేశాల్లోని ప్రధాన నగరాల్లో కార్యాల యాల్లో ఏర్పాటు చేసినప్పటికీ అవి ఎక్కడ ఉంటాయో, ఎలా చేరుకోవాలో చాలా మందికి తెలియక తికమక పడుతున్నారు. ఆయా దేశాలకు వెళ్లే వారిలో ఎక్కువగా చదువు రాని ఉంటుం డడంతో అవగాహన లేకుండా పోతోంది.

ముంచుతున్న ఏజెంట్లు

స్వదేశంలో ఉపాధి కరవై అప్పులు చేసి ఎడారి దేశాల బాట పట్టిన వలస జీవుల పరిస్థితి దయనీయంగా తయారైంది. ప్రధానంగా నకిలీ ఏంజెట్లు ఉద్యోగం కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లాలని భావిస్తున్న వారిని నిలువునా ముంచుతున్నారు. వీరిని నమ్మి లక్షలు ఖర్చు చేస్తున్న బాధితులు కొద్ది రోజులకు మోసాన్ని గ్రహించి లబోది బోమంటున్నారు. రాష్ట్రంలో ఎక్కువగా ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల వారు ఉపాధి కోసం గల్ఫ్ బాట పడుతుంటారు. దీనిని అదునుగా బావించి నకిలీ ఏజం ట్లు పెద్ద ఎత్తున పట్టుకొస్తున్నారు. లైసెన్స్ లేకుండా అమాయకుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తూ మోసాలకు తెగబడుతున్నారు.

ఆన్‌లైన్ ఉద్యోగాలతో మోసాలు...

ఆన్‌లైన్ ఉద్యోగాల కోసం కాగితాలపై లెక్కలు బేరీజు వేసుకుంటున్న యువత వెంటనే పాస్‌పోర్ట్, ఇతర గుర్తిం పు కార్డులు వారికి అప్పగిస్తున్నారు. వీసా వచ్చేసిందని నమ్మించి వారి నుంచి డబ్బులు వసూలు చేస్తు న్నారు. ఇంటర్వ్యూలు, మెడికల్ పరీక్షల పేరిట నెలల తరబడి కాలయాపన చేస్తున్నారు. ఇలా గల్ఫ్ దేశాలకు పంపించ కుండానే నిలువునా మోసగిస్తున్నారు.

జిల్లా నుంచి రోజుకు 20 నుంచి 50 మంది కార్మికులు గల్ఫ్ దేశాలకు వెళ్తున్నారన్న అంచనా ఉంది. ఉపాధి ఆశతో అనేక మంది బోగస్ ఏజంట్ల బారిన పడి మోస పోతున్నారు. వీటిని అరికట్టడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన టామ్ కామ్ పాత్ర నామమాత్రంగా తయారయిం దన్న విమర్శలున్నాయి. నకిలీ ఏజెంట్లకు అడ్డుకట్ట వేయడంతో పాటు గల్ఫ్‌లో ఉన్న ఉపాధి అవకాశాలకు యువతను ఎంపిక చేసేందుకు ఉద్దేశించి క్రియాశీల పాత్ర పోషించడంలేదన్న విమర్శలున్నాయి. జిల్లాలో లైసెన్స్ పొందిన ఏజెంట్లు సుమారు 25 మంది ఉండగా, నకిలీ ఏజెంట్లు సుమారు 500 మందికి పైగా ఉన్నట్లు అంచనాలున్నాయి.

జిల్లా కేంద్రంలోనే 50కి పైగా మంది నకిలీ ఏజంట్లు కార్యాలయాలు ఏర్పాటు చేసి లావాదేవీలు నిర్వహిస్తున్న ట్లు తెలుస్తోంది. లైసెన్స్ పొందిన ఏజెంట్లు సైతం అవకతవకలు, అక్రమాలకు పాల్పడుతున్నారనేది మరో ఆరోపణ. నకిలీ ఏజెంట్లపై ఎప్పటికప్పుడు చర్యలు తీసు కుంటున్నామని పోలీసులు అంటున్నారు. గత యేడాది గల్ఫ్ మోసాలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్‌లలో 8 కేసులు నమోదు కాగా, వీటిల్లో 14 మంది వ్యక్తులు అరెస్టు అయ్యారు.

హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలి..

ఉపాధి కోసం విదేశాలకు వలస వెళ్లిన వారి సమ స్యలు పరిష్కరించేం దుకు పలు చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రం లో ప్రత్యేక ప్రవాసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటుతో పాటు రాజధానిలో ఎన్‌ఆర్‌ఐ సెల్‌ను అందరికీ అందుబాటు లో ఉండేలా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. జిల్లా కేంద్రంలోనూ హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని, వి దేశాలలో చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవ డానికి ప్రభుత్వం రూ. 3 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించా లని కోరుతున్నారు. విమానాశ్రయం లోనూ సహాయం కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉంటేనే విమానాశ్రయం నుంచి బాధిత ఇళ్లకు చేర్చే నిబంధనను సడలించాలని, వివిధ కారణాలతో విదేశాల్లోని జైళ్లలో మగ్గుతున్న వారి విడుదలకు కృషి చేయాలన్న డిమాండ్ ఉంది. ఎంబసీలలో తెలుగు అధికారులను నియమించాలని, హైద్రాబాద్‌లో సౌదీ ఎంబసీని ఏర్పాటు చేయాలని సంబంధిత వర్గాలు కోరుతున్నాయి.

రహదారి మరమ్మతు పనులకు అంచనా వ్యయం రూపొందించాలి

ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి



తిప్పన్నపేట లో రహదారిని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ

జగిత్యాలరూరల్, ఫిబ్రవరి 3 : రహదారి మరమ్మతుల పనులకు అంచనా వ్యయం రూపొందించాలని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జగిత్యాల అర్బన్ మండలంలోని తిప్పన్నపేట శివారులో గల పొలా లకు వెళ్లే రహదారిని ఎమ్మెల్సీ శనివారం అధికారులతో క లిసి పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రా మీణ ప్రాంతాలతో పాటు, పట్టణాల్లో ప్రజల సౌకర్యార్థం రహదారులు నిర్మించామన్నారు. 3 కిలోమీటర్ల మేర ని ర్మాణం చేపట్టడం ద్వారా, రైతులకు, గ్రామప్రజలకు రవా ణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. ఎమ్మెల్సీ వెంట కాంగ్రెస్ నాయకులు లైశెట్టి విజయ్, రైతులు ఉన్నారు.

చెకిముకి టాలెంట్ టెస్ట్ విజయవంతం

జగిత్యాల అర్బన్, ఫిబ్రవరి 3: జనవిజ్ఞాన వేదిక జగి త్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చెకిముకి సై న్స్ టాలెంట్ టెస్ట్ విజయవంతం అయ్యిందని జన విజ్ఞా న వేదిక జిల్లా నాయకులు తులసీ ఆగమయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో శని వారం చెకిముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించగా సుమారు 13 మండలాల నుంచి విద్యార్థులు పరీక్షకు హాజరైన ట్లు తెలిపారు. ఇందులో ఇంగ్లీషు మీడియం విభాగంలో మో డల్ స్కూల్, మల్లాపూర్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలవగా, తెలుగు మీడియం నుంచి టీఆర్‌నగర్ హై స్కూల్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థా యికి ఎంపికయ్యారన్నారు. వీరు ఫిబ్రవరి 9,10,11 తేదీ ల్లో జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి చెకిముకి సైన్స్ సంబరాల్లో పాల్గొనే అవకాశం లభించిం దన్నారు. ప్రిన్సిపాల్ శ్రీపాద నరేష్, జేవీవీ నాయకులు తులసీ ఆగమయ్య, రాములు, రవి పాల్గొన్నారు.



అవినీతి రహిత పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్

కోరుట్ల, ఫిబ్రవరి 3 : అవినీతీ రహిత పాలన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్య మని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం పట్టణం లోని జువ్వాడి భవనంలో కాంగ్రెస్ నియోజవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు జ్ఞాపకార్థం సమస్యల పరిష్కారం కోసం సెల్ ఫోన్ యా ప్‌ను ఏర్పాటు చేయగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో కలిసి వివేక్ ప్రారభించారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన సెల్ యాప్‌ను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అ న్నారు. ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర దేవాలయ శాఖ మంత్రిగా ప ని చేసిన రత్నాకర్ రావు నియోకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి ఉండే విధంగా ప్రత్యేక చొరవ చూపాడని అన్నారు. రాష్ట్రంలో గత ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుం బ పాలనను కొనసాగించి అవినీతికి పాల్పడ్డాడని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యా రెంటీలను 100 రోజుల్లో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ఫోన్ నంబ ర్ (9440152929) ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జువ్వాడి నర్సింగ రావు, జువ్వాడి కృష్ణారావు కోరారు. గతంలో ఈ నంబర్‌ను మాజీ మంత్రి రత్నా కర్‌రావు వాడేవారని అదే నంబర్‌ను ఇప్పుడు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపా రు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ మాజీ చైర్మెన్ శీలం వేణుగోపాల్, కౌ న్సిలర్ ఎంబేరీ నాగభూషణం నాయకులు అడెపు మధు, నేమూరి భూమయ్య, ఆ డెపు మధు, రఫీయెద్దిన్, సత్యనారాయణ గౌడ్, గుర్రాల ప్రవీణ్, సేనాపతి రాజు లతో పాటు పలువురు పాల్గొన్నారు.



ఫోన్ నంబర్‌ను ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నాయకులు

సాటా ప్రవాసీ సంఘ సేవలు అభినందనీయం

జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత

జగిత్యాల, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): పరాయి దేశంలో కూడ తోటి తెలుగు వారికి ఆపన్న హస్తం అందించేందుకు సాటా ప్రవాసీ సంఘం చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. సౌదీ అరేబియాలో ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందిన జగి త్యాలకు చెందిన సయ్యద్ రఫీయొద్దిన్ అను ప్రవా సీయుడి కుటుంబానికి సౌది అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) మహిళా సభ్యురాళ్లు తమ వంతుగా సేకరించిన విరాళానికి సంబందించిన రూ. 1.50 లక్షల విలువ గల చెక్కును శనివారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యురాలు సుమేరా బేగంకు అ దనపు కలెక్టర్ బీఎస్ లత చేతుల మీదుగా అం దించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మా ట్లాడారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఎడా రి దేశంలోని తెలుగు వారందరి సంక్షేమం, సాం స్కృతిక వికాసం కోసం సాటా పనిచేస్తుండడం సం తోషదాయకమన్నారు. సహాయం చేసిన వారెవరు కూడ తనకు వ్యక్తిగతంగా తెలియదని కానీ మాన వతగా ముందుకు వచ్చి ఆదుకున్న సాటా తెలుగు మహిళల సభ్యులందరికి కృతజ్ఞతలు తెలుపుతు న్నానని సుమేరా బేగం అన్నారు. ఈ కార్యక్రమంలో సాటా ప్రతినిధులు అబ్దుల్ రఫీక్, సైమన్ పీటర్ ఎండీ తస్లీమ్ పాషా, ఎండీ ఖలీద్, వి. మల్లేషన్, ముజ్జమ్మిల్, రంజిత్ పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎన్ఎస్ఎస్ కోఆర్డీనేటర్ డాక్టర్ అంబిక

కొడిమ్యాల, ఫిబ్రవరి 3 : గ్రామాల్లో నిర్వహి స్తు న్న పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చే సుకోవాలని ఎన్.ఎస్.ఎస్. కోఆర్డీనేటర్ డా.. అంబిక కోరారు. శనివారం మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో పీవీ నర్సింహారావు తెలంగాణ పశు వై ద్య విశ్వ విద్యాలయలం కోరుట్ల, పశు సంవర్దక శా ఖ సహకారంతో జాతీయ సేవా పథకంలో భాగం గా పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కోఆర్డీనేటర్ మాట్లాడుతూ కళాశాల నుంచి అందిస్తున్న వివిధ సేవలను రైతులకు వివరిం చా రు. పశువులలో ప్రబలె వ్యాధులు, వాటి నివారణ చర్యలను గురించి వివరించారు.

నూతన యాజ మాన్య పద్ధతులను వివరిం చారు. పాడి రైతులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు, నట్టల నివారణ మందు లను పంపిణీ చేశారు. 60 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు, గర్భ కోశ వ్యాధులకు చికిత్సలు చేశా రు. 18 మెడిసిన్, 2 శస్త్ర చికిత్సలు చేశారు. ఈ శిబిరంలో మండల పశు వైద్యాధికారి పల్లె ప్రసాద్, డాక్టర్లు, పర్శరాములు, సురేష్, పశు సంవర్ధక శాఖ డా.. శ్రీనివాస్, కళా శాల అధ్యాపకురాలు డా.. సుష్మ, డా.. విశాల్, డా.. రాజవర్దన్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఇసాక్, పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు మనోహ ర్‌రెడ్డి, సంఘం సభ్యులు గోపాల్‌రెడ్డి, మాజీ ఇన్ చార్జ్ సర్పంచు చల్ల శ్రీనివాసరెడ్డి, 23 మంది విద్యా ర్థులు పాల్గొన్నారు.

మానసిక వేదనతో ఒకరి ఆత్మహత్య

కోల్‌సిటీ, ఫిబ్రవరి 3: గోదావరిఖని చంద్రశేఖర్‌నగర్‌లో నివసముండే శ్రీపతి నరేష్(37) అనే వ్యక్తి మానసిక వేదనతో శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. అతనికి భార్య జ్యోత్స్న, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికునిగా పనిచేసిన నరేష్‌కు మానసిక స్థితి సరిగా లేక పోవడంతో ఎర్రగడ్డ మెంటల్ కేర్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. కొన్ని రోజులుగా తాను చనిపోతానని అంటుండేవాడని, శనివారం ఉరి వేసుకున్నట్టు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ సమ్మయ్య పేర్కొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 3 : కరీంనగర్ గాంధీరోడ్ ప్రాంతంలోని ఒక ఇంటిలో పేకాట ఆడుతున్న 8 మందిని ఒకటో టాణా పోలీసులు అరెస్టు చేశారు. ఒకటో టాణా ఎస్‌ఐ రవి ఆధ్వర్యంలో శనివారం రాత్రి దాడి చేసి పట్టుకున్నారు. పట్టుబడిన 8 మంది వద్ద నుంచి 49,580 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్‌ఐ రవి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకులకు తీవ్రగాయాలు

ఎలిగేడు, ఫిబ్రవరి 3: మండలంలోని సుల్తాన్‌పూర్‌లో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ధూళికట్ట గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు కట్కోజుల రామ్మూర్తి(55), కొడుకు సుబ్రమాణ్యం(25)లకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్థుల కథనం ప్రకారం.. తండ్రికొడుకులు కరీంనగర్ ఆసుపత్రికి వెళుతుండగా సుల్తాన్‌పూర్‌లో ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీకొనడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్థులు వారిని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. కాగా డెంగ్యూతో బాధపడుతున్న సుబ్రమాణ్యం ఆసుపత్రికి వెళుతున్న తరుణంలో ప్రమాదంలో గాయపడ్డారు. జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణను వివరణ కోరగా బాధితుల నుంచి ఫిర్యాదు రాలేదని చెప్పారు.

తెలంగాణ ఎన్టీపీసీ 2వ యూనిట్
ట్రయల్ రన్ సక్సెస్

- 800 మెగావాట్ల ఫుల్ లోడ్‌కు చేరిక
- త్వరలో కమర్షియల్ ఆపరేషన్ ప్రకటన



ట్రయల్ రన్ సందర్భంగా ఈడీ, అధికారులు

జ్యోతినగర్, ఫిబ్రవరి 3 : ఎన్టీపీసీకి చెందిన తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు(టిఎస్‌టిపిపి) స్టేజ్ 1 పూర్తి సామర్థ్యానికి చేరుకుంది. ప్రాజెక్టులోని 800 మెగావాట్ల 2వ యూనిట్‌కు నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైంది. గత బుధవారం రాత్రి యూనిట్‌కు సంబంధించి ట్రయల్ రన్ చేయగా 72 గంటలపాటు కొనసాగిన ట్రయల్ రన్ సక్సెస్ అయింది. శనివారం రాత్రి 9.20 గంటలకు యూనిట్లో 800 మెగావాట్ల ఫుల్ లోడ్‌కు చేరుకుంది. ట్రయల్ రన్ చివరి దశను ప్రాజెక్టు ఈడీ కేదార్ రంజన్ పాండు ఇతర ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. యూనిట్ ఫుల్ లోడ్‌కు చేరుకోవడం, ట్రయల్ రన్ విజయవంతం కావడంతో ఈడీ కేదార్ రంజన్ టిఎస్‌టిపిపి అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఈడీ, అధికారులు ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో జీఎం సంజీవ్ కుమార్ సాహూ, జీఎం జి.బి.సురేష్, జీఎం సంతోష్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

మానకొండూర్, ఫిబ్రవరి 3: మానకొండూర్‌లో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన కనుకయ్య అతని తల్లితో కలిసి శనివారం వీణవంక మండలంలోని జంగంపల్లి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో మానకొండూర్‌లో కరీంనగర్ నుంచి వరంగల్ వెళ్తున్న కారు వీరి ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నది. ప్రమాదంలో తల్లి, కుమారుడికి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఆటో బోల్తా.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 3: ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులోని హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిపై ఓ ఆటో శుక్రవారం స్టాపర్ బోర్డును ఢీకొని బోల్తా పడింది. ఈ సంఘటనలో కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం భవానిపేటకు చెందిన ఆటో డ్రైవర్ నరేష్‌గౌడ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భవానిపేటకు చెందిన నరేష్‌గౌడ్ తన ఆటోను నడుపుతూ అక్కడ నుంచి సిరిసిల్ల వైపునకు వెళుతున్న క్రమంలో రోడ్డుపై ఉన్న స్టాపర్ బోర్డును అతివేగంగా ఢీకొట్టాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

ముగ్గురు వ్యక్తుల బైండోవర్

ఎల్లారెడ్డిపేట ,ఫిబ్రవరి 3: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామ శివారులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని ఎస్సై రమాకాంత్ శనివారం తెలిపారు. మండలంలో ఇటీవల దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో రాత్రి వేళలో గస్తీకాస్తున్న తమ పోలీస్ సిబ్బందికి బొప్పాపూర్, కోనరావుపేట గ్రామాలకు చెందిన బొమ్మన వేణి భరత్, బొండ్ల గణేష్, పని అఖిల్‌లు అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించారని పేర్కొన్నారు. అదుపులోకి తీసుకొని విచారించి తహసీల్దార్ రాంచంద్రం ఎదుట హాజరు పరిచామని చెప్పారు. రాత్రివేళలో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం అందించాలని ఎస్సై రమాకాంత్ కోరారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

రుద్రంగి, ఫిబ్రవరి 3 రుద్రంగి మండల కేంద్రం శివారులోని మానాల ఎక్స్‌రోడ్డు వద్ద రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రంగికి చెందిన గడ్డం లక్ష్మణ్ అనే వ్యక్తి పెట్రోల్ పంపు నుంచి బైక్‌పై బయటకు వస్తుండగా యూపి రాష్ట్రానికి చెందిన ఇద్దరు కూలీలు రుద్రంగి నుండి కోరుట్ల వైపు బైక్‌పై వెళ్తున్న క్రమంలో ఎదురెదురుగా ఢీకొన్న సంఘనలో ముగ్గురు వ్యక్తులకు తీవ్రగాయాలు కావడంతో క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎస్సారెస్పీ కెనాల్‌లో మృతదేహం లభ్యం

హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 3: మండలంలోని సిర్సపల్లి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్‌లో ఓ గుర్తు తెలియని మృతదేహం శనివారం లభ్యమైనట్లు గ్రామస్థులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్‌లో ఓ గుర్తు తెలియని మృతదేహం కొట్టుకొని వస్తుండటంతో గమనించిన గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటికి తీయించారు. తనిఖీ చేయగా మృతుడు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌కు చెందిన ఆర్.శశిధర్‌గౌడ్(40)గా గుర్తించినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 3: తంగళ్లపల్లి మండల కేంద్రంలో ప్రమాదవశాత్తూ తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడు సుద్దాల కొండయ్య తీవ్రంగా గాయపడ్డాడు. కొండయ్య స్థానికులు సిరిసిల్ల జిల్లా అసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

ఆరుగురు మందుబాబులకు జైలు శిక్ష

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 3: సిరిసిల్ల పట్టణంలో మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురు మందుబాబులకు రెండు రోజులు జైలు శిక్షతో పాటు జరిమానా, మరో 9మందికి జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్ శనివారం తీర్పు వెల్లడించారని టౌన్ సిఐ రఘుపతి తెలిపారు. సిరిసిల్ల పట్టణ పరిధిలో గత 15రోజుల వ్యవధిలో పోలీసుల తనిఖీల్లో 15మంది మందుబాబులు పట్టుబడ్డారన్నారు. వీరికి కౌన్సిలింగ్ ఇచ్చి మరెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించామన్నారు. అనంతరం వీరిని కోర్టులో ప్రవేశపెట్టగా ఆరుగురు మందుబాబులకు రెండు రోజుల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 3వేల జరిమానా, మరో 9మందికి ఒక్కొక్కరికి రూ. 5వేల జరిమానా విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారని తెలిపారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి



సిరిసిల్లలో ధర్నా చేస్తున్న గిరిజనులు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 3: పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులపై గత ప్రభుత్వంలో అటవీశాఖ అధికారులు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని లంబాడీల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గిరిజనులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనరావుపేట మండలం జైసేవాలాల్ తండాలో సుమారు 64 మంది గిరిజనులపై అక్రమంగా కేసులు పెట్టారని ఆరోపించారు. అక్రమ కేసుల్లో కోర్టుకు వెళ్లడానికి గిరిజనులు ఇబ్బంది పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం సర్వే నిర్వహించి కొందరు గిరిజనులకు పట్టాలు ఇచ్చి మరికొందరికి ఇవ్వకపోవడంతో గందరగోళం ఏర్పడి కేసుల వరకు వెళ్లిందన్నారు. ప్రజాపాలనంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులపై గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడీల ఐక్య వేదిక, గిరిజన నాయకులు మధూకర్‌నాయక్, భూక్యా నాయక్, రంజీనాయక్, గిరిజన మహిళలు లక్ష్మిబాయ్, చాంకిబాయి, కైకాబాయి, కవిత పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో సత్తా చాటాలి

● డీవైఎస్‌వో కీర్తిరాజవీరు

కరీంనగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 3: రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో ఉమ్మడి జిల్లా జట్టు విశేష ప్రతిభ చాటి రాష్ట్ర చాంపియన్లుగా నిలవాలని డీవైఎస్‌వో కీర్తిరాజవీరు అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా రగ్బీ జట్టు అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఇటీవలి కాలంలో రగ్బీ క్రీడకు మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు వివిధ క్రీడాంశాలలో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయిలో జిల్లా క్రీడా పతాకాన్ని ఎగురవేస్తుండడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఈనెల 4,5 తేదీల్లో యాదాద్రి జిల్లా భువనగిరిలో జరుగబోయే రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టును ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తుమ్మల రమేశ్‌రెడ్డి, జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు టి.చిరంజీవాచారి, రంగు నిరంజన్, గౌరవ అధ్యక్షుడు కొరిమి సంతోష్, పిఈటి శివ తదితరులు పాల్గొన్నారు.

ఒబులాపూర్‌లో చోరీ



బీరువా పగులగొట్టి చిందర వందర చేసిన వస్తువులు

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 3:తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలో బత్తుల నర్సయ్య ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బీరువా పగులగొట్టి రూ.30 వేల నగదుతో పాటు 60 తులాల వెండి ఆభరణాలతో పాటు 5 గ్రాములు బంగారం ఎత్తుకెళ్లినట్లు తెలిపారు.

ముగిసిన త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు



సంగీత కచేరి చేస్తున్న లత, తిరుమల బృందం



నాటిక ప్రదర్శన

వేములవాడ, ఫిబ్రవరి 3: వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న త్యాగరాజ స్వామి వారి ఆరాధనోత్సవాలు శనివారం రాత్రి ముగిశాయి. చివరి రోజు ఉదయం ఎం.వి. సింహాచలశాస్త్రి భాగవతార్ హరికథ వినిపించగా, లత, తిరుమల, శ్రీలత, పద్మలత, వెన్నెల, మాలతి, వాణి సంగీత కచేరి నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీరాం భట్టార్ భాగవతార్ హరికథ గానం చేయగా, సాయంత్రం రాఘవేందర్ తబలపై సోలో కచేరీ నిర్వహించారు. అనంతరం హరిప్రియ శాస్త్రీయ సంగీత కచేరి నిర్వహించారు. రాత్రి ఎస్. శ్రీనివాస్ ఏకపాత్రాభినయం చేయగా, చివరగా శ్రీ లక్ష్మీనరసింహ నాట్యమండలి వారు శ్రీకృష్ణ రాయబారం పౌరాణిక నాటక ప్రదర్శన నిర్వహించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

భూమిని రక్షిస్తేనే భవిష్యత్తు : ఈషా ఫౌండేషన్ ప్రతినిధి సుసాన్

వేములవాడ: భూమిని రక్షించుకుంటేనే మనందరికీ భవిష్యత్తు ఉంటుందని ఈషా ఫౌండేషన్ ప్రతినిధి, నెదర్లాండ్స్‌కు చెందిన సుసాన్ సమాధానం అన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న త్యాగరాజ స్వామి వారి ఆరాధన ఉత్సవాలకు శనివారం ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం భూమిలో నేల సారం కోల్పోతున్న విషయం మనం గ్రహించలేకపోతున్నామన్నారు. భూమిని రక్షించడం, సారాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణప్రసాద్ అధికారులు పాల్గొన్నారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

- వేములవాడలో ప్రైవేట్ లాడ్జీలు, తనిఖీలు

వేములవాడ, ఫిబ్రవరి 3: ప్రైవేట్ లాడ్జిలు, అద్దె గదుల నిర్వాహకులు రికార్డులు సక్రమంగా నిర్వహించాలని వేములవాడ పట్టణ సిఐ కరుణాకర్ అన్నారు. శనివారం వేములవాడ సబ్ డివిజన్ పోలీసు అధికారులతో కలిసి ఆయన ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గదులు అద్దెకు ఇచ్చే సమయంలో కచ్చితంగా ఫొటో గుర్తింపు కార్డు కలిగివున్న ఆధార్ ఇతరత్రా వాటిని జిరాక్స్ రూపంలో తీసుకొని నెలరోజుల వరకైనా భద్రపరచాలని చెప్పారు. రికార్డులో కూడా వారి పూర్తి వివరాలు సెల్ నెంబర్‌తో సహా నమోదు చేయాలన్నారు. సీసీ కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పని చేసేలా చూసుకోవాలన్నారు. వ్యాపార సముదాయాలు కూడా ఇదే తరహాలో ఏర్పాటు చేయాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలలో సిఐలు కృష్ణకుమార్, కిరణ్‌కుమార్, ఎస్సైలు ఉన్నారు.



అద్దె గదులను తనిఖీ చేస్తున్న పోలీసులు

రేపు రేకుర్తిలో మెల్లకన్నుకు చికిత్స

కరీంనగర్‌రూరల్, ఫిబ్రవరి 3: నగరంలోని రేకుర్తి కంటి ఆసుపత్రిలో మెల్ల కన్నుకు చికిత్స కోసం 5వ తేదీ సోమవారం ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉంటారని రేకుర్తి ఆసుపత్రి ట్రస్టు సభ్యుడు కోల అన్నారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మెల్లకన్ను, చిన్న పిల్లల్లో కంటి సమస్యలు, చిన్న పిల్లల్లో శుక్లం (మోతెబిందు) చికిత్స అందించేందుకు ఆసుపత్రిలో ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు సేవలు అందిస్తారన్నారు. హైదరాబాద్‌లో దొరికే సేవలు తక్కువ ఖర్చుతో కరీంనగర్‌లో పొందడానికి 7673983940 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

గురుకుల డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 3: కరీంనగర్ రూరల్ మండలం నగునూరులోని గురుకుల డిగ్రీ కళాశాలలో అతిథి మహిళా అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి సమత ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు-1 బోధించుటకు రాత పరీక్ష, డెమో, ఇంటర్వ్యూ, పీజీ ఉత్తీర్ణత శాతం, బోధన అనుభవం నెట్/సెట్ అర్హత కలిగిన అభ్యర్థులను సోమవారం ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు కలెక్టర్ కార్యాలయంలో వారదిలో దరఖాస్తు చేసుకుని సోమవారం 5వ తేదీన నిర్వహించే రాత పరీక్షకు, డెమో, ఇంటర్వ్యూకు ఉదయం 9 గంటలకు కళాశాలలో హాజరు కావాలన్నారు.

కాంగ్రెస్ పాలన ఉన్నా.. లేకున్నా ఒక్కటే

● మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి



అంజన్న సన్నిధిలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పూజలు

మల్యాల, ఫిబ్రవరి 3: రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఉన్నా లేకున్నా ఒకటే అని గతంలో 56 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏమీ చేయలేదని ఇప్పుడు కూడా న్యాయం చేయదు అని, ప్రజలు కూడా నమ్ముతున్నారని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సి.మల్లారెడ్డి అన్నారు. శనివారం ఆయన కొండగట్టు అంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం విలేఖరులతో మాట్లాడారు. 50 రోజుల కాంగ్రెస్ పాలనలో 50 వేషాలు వేశారని ముందు రోజుల్లో కూడా రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరుగదని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ వచ్చాకే రాష్ట్రంలో దేవాలయాలు అభివృద్ధికి నోచుకున్నాయని అందులో భాగంగానే కొండగట్టు అభివృద్ధికి రూ.100కోట్లు విడుదల చేయడంతో పాటు మరో 500 కోట్లు మంజూరు చేశారని ప్రస్తుత ప్రభుత్వం అవి విడుదల చేసి గొప్ప క్షేత్రంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 16 ఎంపీ స్థానాలు గెలుపొందాలని అంజన్నకు మొక్కుకున్నట్లు మల్లారెడ్డి తెలిపారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జడ్పీటీసీ రామ్మోహన్‌రావు, విండో చైర్మన్ సాగర్‌రావు, డైరెక్టర్ కొంక నర్సయ్య ఉన్నారు.

● అంజన్నకు పూజలు

కొండగట్టు అంజనేయస్వామి దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఆలయ అర్చకులు స్వాగతం పలుకగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆలయ అధికారులు శాలువాతో సత్కరించారు. అయితే ఆలయంలోకి మల్లారెడ్డి వచ్చినప్పుడు ఆయన వెంట గన్‌మెన్ ఆయుధంతో రావడం వివాదాస్పదంగా మారింది. గన్‌మెన్ ఆయుధంతో ఆలయంలోకి రావడం పట్ల ఆలయ సిబ్బందితో పాటు పలువురు వారించినప్పటికీ అలాగే ఉండడం పట్ల భక్తులు విస్మయం వ్యక్తం చేశారు.

భక్తులతో కిక్కిరిసిన కొండగట్టు



కొండగట్టు ఆలయం వద్ద భక్తులు



ధర్మపురిలో భక్తుల క్యూలైను

మల్యాల, ఫిబ్రవరి 3: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధి శనివారం భక్తులతో కిక్కిరిసింది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో వేలాదిగా భక్తులు వేకువజాము నుంచే స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. భక్తులు ఆలయంలో అంజన్నను దర్శించుకున్న అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారికీ మొక్కులు తీర్చుకున్నారు. దాదాపు ఇరవై వేలకు పైగా భక్తులు అంజన్నను దర్శించుకున్నారు. భక్తుల రద్దీ రోజంతా నిరంతరంగా కొనసాగింది. వందలాది వాహనాలతో ఘాట్‌రోడ్డు, బొజ్జపోతన పరిసరాలు నిండిపోయాయి. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో వెంకటేష్, ఏఈవో శ్రీనివాస్ ఇతర అధికారులు, పోలీసులు పర్యవేక్షించారు.

ధర్మపురిలో భక్తుల రద్దీ

ధర్మపురి : ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గోదావరి నదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం ఆలయాలకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. యమధర్మరాజు ఆలయం వద్ద భక్తులు గండ దీపంలో నూనె పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ మంత్రోచ్చరణల మధ్య అర్చకులు నిత్య పూజలు అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. యాగశాల వద్ద లోక క్షేమార్థం నరసింహ హోమం జరిపారు. ఈవో సంకటాల శ్రీనివాస్, సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

వీడని వృద్ధురాలి మిస్సింగ్ మిస్టరీ

● పదినెలలుగా కొనసాగుతున్న విచారణ



లింగవ్వ (ఫైల్)

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 3: ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామానికి చెందిన బత్తుల లింగవ్వ (63) అనే వృద్ధురాలు అదృశ్యమై పదినెలలు గడిచింది. గతేడాది మే 12వ తేదీన అదృశ్యమైనట్లు ఇల్లంతకుంట పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. దీనిపై పదినెలలుగా విచారణ కొనసాగుతోంది. గ్రామస్థుల వివరాల ప్రకారం.. ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరుకు చెందిన బత్తుల లింగవ్వ భర్త లింగయ్య రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించాడు. లింగవ్వకు సంతానం కాకపోవడంతో లింగయ్య రెండో పెళ్లి చేసుకోగా వారికి ఓ కూతురు ఉంది. అయితే రెండో భార్య పదేళ్ల క్రితం అనారోగ్యంతో మరణించింది. రెండో భార్య మరణించడానికి ముందే లింగయ్య తనకు వంశపారంపర్యంగా వచ్చిన 120 ఎకరాల భూమిని మొదటి భార్య లింగవ్వకు 20 గుంటలు, రెండో భార్యకు 20 గుంటలు, ఆయన పేరిట 20 గుంటలు మార్పిడి చేసుకున్నాడు. లింగయ్య తన 20 గుంటల భూమిని అవసరాల రీత్యా విక్రయించుకోగా రెండో భార్య పేరిట ఉన్న 20 గుంటలు ఆమె కూతురు పేరిట మార్పిడి జరిగింది. లింగవ్వ అదృశ్యానికి ముందు ఆమె పేరిట ఉన్న 20గుంటల భూమి రూ.15 లక్షలకు విక్రయ ఒప్పందం చేసుకుంది. ఈ విక్రయ ఒప్పందంలో భాగంగా రూ.2 లక్షలు అడ్వాన్సుగా తీసుకుంది. మిగతా డబ్బులు మరో మూడు రోజుల్లో తీసుకొని రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంది. ఇంతలోనే లింగవ్వ అదృశ్యం కావడం స్థానికంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లింగవ్వ అదృశ్యం విషయమై ఆమె అక్కలు ఎస్పీని కలిసి న్యాయం చేయాలని కోరారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి



పోటీల్లో పాల్గొన్న క్రీడాకారుడు

కరీంనగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 3: క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయని జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి పోతన శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్‌లోని సప్తగిరికాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం రాష్ట్రస్థాయి అండర్-17 బాలబాలికల వెయిట్ లిఫ్టింగ్ పోటీలను జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి పోతన శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.రాజేందర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని అన్నారు. రాష్ట్రంలోని ఎనిమిది ఉమ్మడి జిల్లాల నుంచి 150 మంది బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాలల పీడీ అంతటి శంకరయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్, హరికిషన్, శ్రీలక్ష్మి, పూదరి రమేశ్, బి.రాజగోపాలాచారి, చిరంజీవి, వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన కోచ్‌మేనేజర్లు పాల్గొన్నారు.

బాల నేరస్తులను గుర్తించేందుకు జిల్లా జైలులో తనిఖీలు

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 3: పాన్ ఇండియా ప్రచారంలో భాగంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ శనివారం జిల్లా జైలును తనిఖీ చేశారు. 18 నుంచి 22 సంవత్సరాల వయస్సు కలిగిన విచారణ ఖైదీల జనన ధ్రువీకరణ పత్రాలను సేకరించి విచారించారు. ఈ సందర్భంగా 18 నుంచి 22 సంవత్సరాల వయసు కలిగిన విచారణ ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్యంలో సత్ప్రవర్తనతో మెదలాలని, నేరాలకు పాల్పడకుండా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జైలు సూపరిండెంట్ సమ్మయ్య, జైలర్ శ్రీనివాస్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్‌లు పాల్గొన్నారు.

ఇండో-నేపాల్ కరాటే పోటీలు ప్రారంభం

● 20 రాష్ట్రాల క్రీడాకారుల హాజరు



మాట్లాడుతున్న జిల్లా కాయ్ చైర్మెన్ చల్ల హరిశంకర్

కరీంనగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 3: గోజుర్యూ కరాటే డో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇండో-నేపాల్ కరాటే పోటీలు శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఘణంగా ప్రారంభమయ్యాయి. నేపాల్‌తో పాటు మన దేశంలోని 20 రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలను జిల్లా కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా(కాయ్)చైర్మెన్, రాష్ట్ర బేస్‌బాల్ సంఘం అధ్యక్షుడు చల్ల హరిశంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మస్థైర్యానికి, ఆత్మవిశ్వాసానికి కరాటే ఎంతో దోహదపడుతుందన్నారు. కరాటే రాణించిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. ఇటీవల కాలంలో జిల్లా కేంద్రంలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ కరాటే పోటీలను నిర్వహించడం అభినందనీమన్నారు. పోటీల నిర్వాహకులు సురభి వేణుగోపాల్, సురభి అన్వేష్‌లు మాట్లాడుతూ నేపాల్ దేశంతోపాటు ఆదేశంలోని 20 రాష్ట్రం నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ చాటనున్నారని అన్నారు. క్రీడాకారులకు పటాస్, కుమిటి, వెపన్, టీమ్‌కటాస్, అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాధికారి కీర్తి రాజవీరు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు తుమ్మల రమేశ్‌రెడ్డి, పోటీల చీఫ్ జ్యూరీ, నేపాల్ కరాటే ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ బీర్‌మిత్ర, గోజుర్యూ కరాటే ఫెడరేషన్ ఇండియా చీఫ్ నాగేశ్వర్‌రావు, కాయ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఈ శ్రీనివాస్, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ వి నరేందర్‌రెడ్డి, జిల్లా సైక్లింగ్ సంఘం అధ్యక్షుడు బి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర సభ్యులు కె వసంత్‌కుమార్, గోపు రాజిరెడ్డి, పుల్లూరి శ్రీనివాస్, వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన కరాటే మాస్టర్లు సత్యశంకర్, మొండయ్య, ప్రసన్న, శ్రీనివాస్, చందర్, సంతోష్ పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్యపై అధికారుల విచారణ

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 3: చింతకుంట గురుకుల కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య ఘటనపై అధికారులు శనివారం విచారణ నిర్వహించారు. డిసిపిఓ శాంత, చైల్డ్ హెల్ప్‌లైన్1098 జిల్లా కో-ఆర్డినేటర్ సంపత్‌లు జిల్లా సంక్షేమాధికారి ఆదేశాల మేరకు గురుకుల కళాశాలను సందర్శించారు. సోమవారం రాత్రి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై ప్రిన్సిపాల్, అధ్యాపకుల నుంచి వివరాలు సేకరించారు. శనివారం కళాశాలలో విద్యార్థులు లేనందున మళ్లీ ఒకసారి కళాశాలను సందర్శించి విద్యార్థుల నుండి వివరాలు సేకరించి నివేదికను పైఅధికారులకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాస్మిన్ థెరిసా, బాలల పరిరక్షణ పథకం సోషనల్ వర్కర్ కవితదేవి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేసు వర్కర్ సాయికిరణ్, లెక్చరర్స్, గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 3: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన అజీమ్‌పాషా (19) చెట్టుకు ఉరి వేసుకుని శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పదవ తరగతి ఫెయిల్ కావడంతో కొంత కాలంగా తీవ్ర మనోవేదనకు గురవుతూ వచ్చాడు. ఏం చేయాలో పాలుపోక తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. గ్రామ శివారులోని ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

పశు వైద్య సేవలను వినియోగించుకోవాలి


మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

మల్యాల, ఫిబ్రవరి 3: పాడి రైతులు పశువైద్య సేవలను వినియోగించుకొని పశువులకు ప్రబలే వ్యాధులను నివారించుకోవాలని కోరుట్ల పీవీ నరసింహా రావు తెలంగాణ పశు విశ్వవిద్యాలయం అసోసియేట్ డీన్ తక్కళ్లపల్లి మాధవరావు సూచించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ముద్దుట్ల, లంబాడిపల్లిలో ప్రత్యేక పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 147 పశువులకు గర్భనిర్ధారణ పరీక్షలు చేశారు. 250 పశువులకు వైద్య పరీక్షలు చేయగా రెండింటికి శస్త్ర చికిత్సలు జరిపారు. మినరల్ మిక్చర్ ప్యాకెట్లు, నట్టల మందులు తదితర మందులు అందజేశారు. ఈ శిబిరాలలో మండల పశువైద్యాధికారి రాజ్ కుమార్, నూకపల్లి సింగిల్ విండో చైర్మన్ బి.మధుసూధన్‌రావు, వైస్ ఎంపీపీ పోతాని రవి, వైద్యులు పరశురాములు, శ్రీకాంత్, సురేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అంబిక, అధ్యాపకులు సున్న, విశాల్, రాజవర్ధన్‌తో పాటు 46మంది పశువైద్య విద్యార్థులు పాల్గొన్నారు

సొంత గూటికి చేరిన నాయకులు..

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన శ్రేణులు


కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 3: కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. గత కాంగ్రెస్ హయాంలో కేడీసీసీ డైరెక్టర్‌గా పని చేసిన అయిలాపూర్ గ్రామానికి చెందిన నగునూరి గంగాధర్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ పిడుగు రాజిరెడ్డిలు తిరిగి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. మండలంలోని పైడిమడుగు సింగిల్ విండో మాజీ చైర్మన్ కాశిరెడ్డి, కోరుట్ల పట్టణ వైసీపీ నాయకుడు నేతి శ్రీకాంత్ కాంగ్రెస్‌లో చేరారు. వీరికి జీవన్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి పార్టీ కండవా కప్పి ఆహ్వానించారు. గతంలో కాంగ్రెస్‌లో పని చేసి బీఆర్ఎస్‌లోకి వెళ్లి తిరిగి కాంగ్రెస్‌లో చేరగా వారు సొంత గూటికి వచ్చినట్లు అయింది.

బీసీ సెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా లింబాద్రి

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 3: మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామానికి చెందిన లింబాద్రిని మండల బీసీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమిస్తూ శనివారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి నియామక పత్రం అందించారు. కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో లింబాద్రిని మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా నియమించారు. కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ నాయకలకు కృతజ్ఞతలు తెలిపారు.

వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలివ్వాలి

జగిత్యాల, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారి హన్మంతరావుకు పలువురు వీఆర్ఏలు వినతిపత్రం అందజేశారు. శనివారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఏఓ హన్మంతరావును కలిసి సమస్యను విన్నవించారు. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలను రెగ్యులర్ చేస్తూ జీవో నంబరు 81,85,98 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు చదువులను బట్టి జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, అటెండర్ క్యాడర్‌లలో ఉద్యోగ నియామకాలు జరుపుతామని స్పష్టం చేసిందన్నారు. ఉత్తర్వులు విడుదలై ఆరు నెలలు కావస్తున్నప్పటికీ నియామకాలు లేక పోవడం వల్ల పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు. అనారోగ్యాల కారణంగా విధులు సక్రమంగా నిర్వహించలేకపోతున్నామని, వారసులకు ఉద్యోగ అవకాశాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు వారి వారసులు పాల్గొన్నారు.

గావ్ చలో బస్తీ చలో

ధర్మపురి, ఫిబ్రవరి 2: మండలంలోని కమలాపూర్‌లో బీజేపీ మండల అధ్యక్షులు సంగెపు గంగారం ఆధ్వర్యంలో గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రవాసీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ బండారి లక్ష్మణ్ మాట్లాడుతూ కార్యకర్తలు అందరు పాల్గొని బూత్ స్థాయిలో ఉన్న రైతులు, యువకులను కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించాలన్నారు. మరొక సారి కేంద్రంలో నరేంద్ర మోదీని ప్రధాన మంత్రి చేసి అధికారంలోకి తీసుక రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ధర్మపురి మండల అధ్యక్షులు సంగెపు గంగారాం, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి తిరుపతి, మండల యువ మోర్చా అధ్యక్షుడు నార్ల విజయ్, సీనియర్ నాయకులు గాజుల రామదాసు, నట్టంశెట్టి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు అరుగుల మల్కన్న, గడ్డం శంకర్, కొడగంటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చెగ్యాం పాలక వర్గానికి ఘన సన్మానం


పాలక వర్గాన్ని సన్మానించిన అధికారులు

వెల్గటూర్, ఫిబ్రవరి 3: మండలంలోని చెగ్యాం సర్పంచ్ లావణ్య సునీల్‌తో పాటు పంచాయతీ పాలక వర్గానికి శనివారం ఘన సన్మానం చేసినట్లు పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్ తెలిపారు. జనవరి 31న సర్పంచ్, పాలకవర్గ సభ్యుల పదవీకాలం ముగిసిన సందర్భంగా సన్మానించినట్లు తెలిపారు. సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు అన్ని రకాలుగా సహకరించిన అధికారులు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రంగు కవిత, ఎంపీటీసీ రంగు తిరుపతి, ప్రసాద్, లింగయ్య, తిరుపతి, సతీష్, సాయిబాబ, ఏఎన్ఎం బుజ్జమ్మ, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, యూత్ సంఘాలు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో జాతర నిర్వహించుకోవాలి


ఆహ్వాన ప్రతికను ఆవిష్కరిస్తున్న సీఐ ప్రవీణ్ కుమార్

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 3: భక్తి శ్రద్ధలతో జాతర మహోత్సవం నిర్వహించుకోవాలని కోరుట్ల సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని గుమ్లాపూర్ గ్రామ శివారులోని వేంకటేశ్వర దేవాలయ బ్రహోత్సవ ఆహ్వాన ప్రతికను గ్రామస్థులతో కలిసి ఆవిష్కరించారు. దేవాలయంలో 18 నుంచి 24 తేదీ వరకు బ్రహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. 20న స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. 24న జరిగే జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రైతులకు అన్యాయం జరగకుండా..

బైపాస్ రహదారి ఏర్పాటు చేయాలి

చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి


ఎమ్మెల్యే వివేక్‌వెంకట్‌స్వామి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలకు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి, 3 : రైతులకు న్యాయం చేస్తూ బైపాస్ రోడ్డును ఏర్పాటు చేయాలని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్‌వెంకట్‌స్వామి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అధికారులకు సూచించారు. మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామ శివారులోని వీఆర్ఎమ్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజక వర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డు బాధిత రైతులతో ఇష్టాగోష్టి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. నియోజక వర్గంలోని బాధిత రైతులు బైపాస్ రోడ్డులో తాతల కాలం నాటి విలువైన వ్యవసాయ భూములు కోల్పోతున్నందున దానికి బదులు వేరేచోట విలువ గల భూమి కానీ లేదా అంతే విలువ గల నష్ట పరిహారం ఇవ్వాలని రైతులు మారు మురళీధర్‌రెడ్డి, హరిత వినతి పత్రాన్ని అందజేశారు.

రైతులు సమస్యలు తెలుపుతుండగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కల్పించుకుని అధికారుల పనితీరు వల్ల రైతులు పూర్తిగా నష్టపోతున్నారని జాతీయ రహదారి పీడీ అజయ్‌మణికుమార్, కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్‌లను నిలదీశారు. గ్రీన్ ఫీల్డ్ పేరిట భూ సర్వే చేసినప్పుడు రైతులతో బహిరంగ సమావేశం ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. చేసిన సర్వేను మారుస్తూ మూడు సార్లు చేయవలసిన అవసరం ఎందుకు ఏర్పడిందని అడిగారు. బైపాస్ రోడ్డును గ్రామాలకు రెండు, మూడు కిలోమీటర్ల దూరం నుంచి వేయడానికి రైతులు, ప్రజలను పరిగణలోకి తీసుకోవాల్సిన బాధ్యత అధికారులది కాదా అన్నారు. బైపాస్ రోడ్డులో కోల్పోతున్న భూముల బహిరంగ ధరను పరిగణలోకి తీసుకొని రైతులతో మాట్లాడి మూడు ఇంతలు ఇవ్వాలని నిబంధనలు జాతీయ రహదారిలోని చట్టంలో ఉందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లి రీఅలైన్ మెంట్ చేసి రైతులకు న్యాయం చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సమస్యలను ఢిల్లీకి తీసుకెళ్లి జాతీయ రహదారి చైర్మన్, మంత్రులతో మా ట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రైతులు విలువైన భూములను కోల్పోతున్నందును వారికి సరైన పరిహారం చెల్లించడానికి రీఅలైన్ మెంట్ చేయాలని, రైతుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, తొగిటి అంజయ్య, జెట్టి లింగం, అనిరెడ్డి తిరుపతిరెడ్డి, షాకీర్, జెట్టి లక్ష్మణ్, జలపతిరెడ్డి, గూడూరు తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్


ఎమ్మెల్యేకు సమస్యలు వివరిస్తున్న వార్డు కౌన్సిలర్

కోరుట్ల, ఫిబ్రవరి 3 : అధికారులు వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. శనివారం పట్టణంలోని 3వ వార్డులోని పలు కాలనీలను సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. పలు సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ సంబదింత మున్సిపల్ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్‌లతో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలు సాధించే విధంగా చొరవ చూపాలి

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత స్థానాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు చొరవ చూపాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ విద్యాశాఖ అధికారులకు సూచించారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యాశాఖ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకవెళ్లారు. ప్రతి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకపోతానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు నరేశం, ప్రసాద్‌లతో పాటు వివిధ ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ పాలన పారదర్శకంగా జరగాలి

పెగడపల్లి, ఫిబ్రవరి 3 : గ్రామపంచాయతీలలో పాలన పారదర్శకంగా జరగాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. శనివారం గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులతో ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ తదితరులతో కలసి మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోవు వేసవి కాలంలో తాగు నీటి ఎద్దడి లేకుండా ప్రణాళికలు రూపొందించి ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రత్యేకాధికారులదేనన్నారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీవో జె.పుల్లయ్య, తహసీల్దార్ ఎం.ఏ.ఫారూక్, ఎంపీవో మహేందర్ పాల్గొన్నారు.

సమష్టిగా ఉంటే సమస్యలు పరిష్కారం

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 3 : సమిష్టిగా ఉంటే ఎలాంటి సమస్యలైన పరిష్క రించేందుకు వీలు ఉంటుందని ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మెట్‌పల్లి టీయన్‌జీవో యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆయన ప్రారంభించి అందరికి అందజేశారు. ఆయన మాట్లాడుతూ యూనియన్లు వ్యక్తి గత సమస్యలకు కాకుండా అందరికి ఉపయోగపడేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టీయన్‌జీవో యూనిట్ అధ్యక్షుడు యండీ మహమూద్, కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా సహ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, డీఏవో విజయేందర్, నాయకులు పాల్గొన్నారు.

వైన్‌షాప్ వద్ద వ్యక్తిపై దాడి

ధర్మపురి, ఫిబ్రవరి 3: పట్టణంలోని జాతీయ రహదారి పక్కనే గల వైన్స్ షాపు వద్ద చిలుముల శంకర్ అనే వ్యక్తిపై రాము అనే వ్యక్తి సీసాతో దాడి చేసి తలపై కొట్టి గాయపరిచిన సంఘటన శనివారం రాత్రి జరిగింది. మండలంలోని నాగారం గ్రామానికి చెందిన శంకర్ కూలి పని ముగించుకుని వైన్స్ షాపులో మద్యం కొనుగోలు చేశాడు. ఆ సమయంలో రాము వేరే వ్యక్తితో గొడవ పడుతుండగా శంకర్ ఆపే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రాము సీసా తీసుకుని శంకర్ తలపై కొట్టగా తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం అంబులెన్స్ ద్వారా జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సామాజిక అంశాలపై అవగాహన

బీర్‌పూర్, ఫిబ్రవరి 3: మారుమూల గ్రామాల్లో చోటు చేసుకుంటున్న మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు శనివారం బీర్‌పూర్ మండల కేంద్రంలో పోలీస్ కళ బృందాల ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాలు పాటించే అంశాలు, గల్ఫ్ ఏజెంట్ల మోసాలు, సైబర్ మోసాల నివారణపై, సీసీ కెమెరాల అవశ్యకత గూర్చి ప్రజలకు కళాకారులు ప్రదర్శన రూపంలో వివరించారు. ఎస్సై గౌతం పవర్, ఎంపీపీ మసర్తి రమేష్, ఏఎస్ఐ గజేందర్ పాల్గొన్నారు.

జగిత్యాలలో చోరీ

జగిత్యాల టౌన్, జనవరి 3: జిల్లా కేంద్రంలో చోరీ జరిగింది. పట్టణంలోని అరవింద్ నగర్‌లోని ఓ ఇంట్లో చొరబడిన గుర్తు తెలియని దొంగలు రెండు తులాల బంగారు ఆభరణాలు దోచుకెళ్లారు. అలాగే తులసీ నగర్‌లో ఓ ఇంట్లో చోరీకి యత్నించగా స్థానికులు కేకలు వేయడంతో దొంగలు పారిపోయారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇటుక బట్టీల పరిశీలన

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

ఎండపల్లి, నవరి 3 : 'ఇష్టారాజ్యంగా ఇటుక బట్టీల నిర్వహణ' అనే శీర్షికన ఈ నెల 2న 'ఆంధ్రజ్యోతి' పత్రికలో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. శనివారం మండలంలోని ఇటుకబట్టీలను పరిశీలించారు. కార్మికుల వద్ద లేబర్ కార్డులు పరిశీలించారు. కార్డులు దగ్గరే ఉంచుకోవాలని సూచించారు. కార్డులు లేని వారు లైసెన్స్, లేబర్ కార్డులు అప్లై చేసుకోవాలన్నారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కృష్ణ సాగర్ తెలిపారు. కార్డులు, లైసెన్స్ లేకుండా నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన

జగిత్యాలరూరల్, ఫిబ్రవరి 3 : జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ శ్రీచైతన్యపాఠశాలకు చెందిన కె. సుమిత్, కె. మణికంఠ, డి. సంజయ్‌కుమార్, హరివర్ధన్ అనే విద్యార్థులు జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ క్యాతం గంగారెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ గంగారెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపల్ పూర్ణచందర్, పీఈటీలు ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలి

మల్యాల, ఫిబ్రవరి 3: డీఏ, పీఆర్‌సీ బకాయిలు వెంటనే మంజూరి చేయడంతో పాటు ఉపాధ్యాయ బదిలీలను చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్యాం సుందర్ ప్రభుత్వాన్ని కోరారు. మల్యాలలో శనివారం సంఘ సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా ఆయన మట్లాడుతూ విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యలను కొత్త ప్రభుత్వం పరిష్కరిస్తుందనే దీమాను వ్యక్తం చేశారు. టెట్ సమస్య, నూతన పెన్షన్ విధానం రద్దు, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల సమీక్ష, పదోన్నతులు చేపట్టాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు అంబటి భూమేశ్వర్, గడ్డల శ్రీధర్, దామోదర్, మల్లేశం పాల్గొన్నారు

పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే చర్యలు తప్పవు

కోరుట్ల, ఫిబ్రవరి 3 : పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే చర్యలు తప్పవని ఎంవిఐ రంజిత్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎంవిఐ కార్యాలయ ఆవరణలో జాతీయ రోడ్డు భద్రత్త మాస ఉత్సవాలలో భాగంగా ఆటో డైవర్లకు రోడ్డు భద్రత్తపై అవగాహన కోరుట్ల ఎస్ఐ కిరణ్ కుమార్‌తో కలిసి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నిబంధలను పాటించి వాహనాలు నడుపాలన్నారు. వాహన యజమానులు డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి వాహనాలు అద్దెకు ఇవ్వవద్దన్నారు. రోడ్డు ప్రమాదాల నివరణకు తీసుకోవ లసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో రవాణ శాఖ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

రాయికల్, ఫిబ్రవరి 3: జగిత్యాలలో శనివారం జరిగిన జిల్లా స్థాయి సాంఘీ శాస్త్ర ప్రతిభా పాటవ పోటీల్లో రాయికల్ మండలంలోని భూపతిపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి కట్ట వికాస్ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించాడు. మండల స్థాయిలో వాసాల మణిదీప్, మనోస్మిత ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారని ప్రధానోపాధ్యాయురాలు రమణి, సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయులు దాసరి రామస్వామి తెలిపారు. ఈ నెల 10న జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థి కట్ట వికాస్ పాల్గొననున్నట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు రామస్వామి, విద్యార్థులు వికాస్, మణిదీప్, మనోస్మితలను మండల పరిషత్ ఉపాధ్యక్షుడు యాచమనేని మహేశ్వర్ రావు, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్ర శేఖర్, తాజా మాజీ ఎస్ఎంసీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్, బీజేపీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు, మహేందర్ గౌడ్, పాల్గొన్నారు.

ఎండోమెంట్ ఏఈవోల బదిలీ

మల్యాల, ఫిబ్రవరి 3: దేవాదాయ శాఖ చేపట్టిన బదిలీలలో భాగంగా కొండగట్టు, కొమురవెల్లి దేవస్థానాల ఏఈవోలు బదిలీ అయ్యారు. ఇందులో భాగంగా కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఏఈవో బుద్ది శ్రీనివాస్ కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి దేవస్థానానికి అక్కడి ఏఈవో వైరాగ్యం అంజయ్య కొండగట్టుకు బదిలీ అయ్యారు. దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. అంజయ్య గతంలోనూ ఇక్కడ సుపరిండెంట్‌గా పని చేశారు.

గుండె పోటుతో యువతి మృతి

వెల్గటూర్, ఫిబ్రవరి 3: మండలం లోని జగదేవ్‌పేట గ్రామానికి చెందిన సలాది అనిత (20) అనే యువతి శనివారం గుండెపోటుతో మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అనిత కొన్ని నెలలుగా గుండె సమస్యతో బాధపడుతోంది. ఈ క్రమంలో కొద్ది రోజుల క్రితం ఆసుపత్రికి తరలించారు. సమస్య తీవ్రం కావడంతో చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందింది. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

అధికారి తీరుపై ఆర్డీవో విచారణ

రాయికల్, ఫిబ్రవరి 3: రైతుల పట్ల దురుసుగా ప్రదర్శించిన అడిషనల్ పీడీ సుధీర్‌పై జగిత్యాల ఆర్డీవో నర్సింహా మూర్తి శనివారం విచారణ చేపట్టారు. మండలంలోని అల్లీపూర్ గ్రామంలో గత రబీ సీజన్‌లో జరిగిన ధాన్యం కొనుగోళ్లలో జరిగిన అవకతవకలపై జనవరిలో ఐకేపీ అడిషనల్ పీడీ సుధీర్ విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. అప్పుడు ఐకేపీ అడిషనల్ పీఈడీ సుధీర్ అధికారులు, నిర్వాహకులను పిలిపించి విచారణ చేపట్టడంతో కొందరు రైతులను పిలువకుండా కొనుగోలు నిర్వాహకులతో విచారణ ఎలా నిర్వహిస్తారని అధికారులను నిలదీశారు. దీంతో అడిషనల్ పీడీ సుధీర్ కొనుగోలు జరిగి ఇన్ని రోజులైన తర్వాత అవకతవకలపై గుర్తొచ్చిందని రైతులతో దురుసుగా ప్రశ్నించారు. దీంతో అధికారుల తీరును నిరసిస్తూ రైతులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. రైతు పట్ల దురుసుగా ప్రవర్తించిన అడిషనల్ పీడీ సుధీర్‌పై రైతులు ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల ఆర్డీవో నర్సింహా మూర్తి, అధికారులు అడిషనల్ పీడీ సుధీర్ బాబు రైతులతో ప్రవర్తించిన తీరుపై విచారణ చేపట్టారు. పూర్తి నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు ఆర్డీవో పేర్కొన్నారు.

షోకాజ్ నోటీసులు ఉపసంహరించుకోవాలి

డీఈవోకు పీఆర్టీయూ, తపస్ జిల్లా శాఖల విజ్ఞప్తి

జగిత్యాల అర్బన్, ఫిబ్రవరి 3: జిల్లాలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరుకాని 181 మంది ఉపాధ్యాయులకు జారీ చేసిన షోకాజ్ నోటీసు లను వెంటనే ఉపసంహరించుకోవాలని పీఆర్టీయూ, తపస్ జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు అమర్నాథ్ రెడ్డి, భోనగిరి దేవయ్య, ఆనందరావు, బోయినిపెల్లి ప్రసాద్‌రావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డీఈవో జగన్మోహన్‌ను కలిసి ప్రాతినిధ్యం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరిలో జిల్లాలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు గైర్హాజరైన 181 మంది ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ జారీ చేసిన షోకాజ్ నోటీసులను పీఆర్టీయూ తపస్ పక్షాన ఖండిస్తున్నామన్నారు. ఏ ఒక్కరూ బాధ్యతారాహిత్యంగా గైర్హాజరు కాలేదని కావున జిల్లా విద్యా శాఖ జారీ చేసిన షోకాజ్ నోటీసులను వెంటనే ఉప సంహరించుకోవాలని పీఆర్టీయూ, తపస్ జిల్లా శాఖ పక్షాన డీఈవోకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

డీపీవో దేవరాజ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 3: జిల్లాలోని కార్యదర్శులు, ప్రత్యేక అధికారుల బదీలలపై అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న డీపీవో దేవరాజ్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ యాస్మిన్ బాషాను ఫోన్ ద్వారా కోరినట్లు ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను వారు కోరుకున్న గ్రామాలకు కేటాయించడానికి జూనియర్ అసిస్టెంట్‌ను అడ్డం పెట్టుకొని డబ్బులు వసూలు చేసాడని ఆరోపించారు. అదే విధంగా అక్రమ లేఅవుట్ల విషయంలో అడ్డగోలుగా డబ్బులు దండుకుంటున్నారని అన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న డీపీవో దేవరాజ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం ఎంపీటీసీ తిమ్మాని రాములు,శ్రీను, భాష్కర్ రెడ్డి పాల్గొన్నారు.

డీపీవో, డీఎల్‌పీవోలపై విచారణ చేపట్టాలి

మల్లాపూర్ : గ్రామాల్లో ప్రత్యేకాధికారుల నియామకం, కార్యదర్శుల బదీలలో జూనియర్ అసిస్టెంటు ద్వారా డబ్బులు వసూలు చేసిన డీపీవో, డీఎల్‌పీవోలపై విచారణ చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు కలెక్టర్‌ను కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామ పరిపాలనపై దృష్టి సారించకుండా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న డీపీవో, డీఎల్‌పీవోలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. వారు కార్యదర్శుల బదీలు, ప్రత్యేకాధికారుల నియామకాలపై జూనియర్ అసిస్టెంట్ ద్వారా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ ఇష్టానుసారంగా వ్యవరిస్తున్న వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మండలాధ్య క్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నల్ల బాపురెడ్డి, గంగారెడ్డి, మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తా

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్


ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కు వినతి పత్రం అంజేస్తున్న మైనార్టీ నాయకులు

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 3 : నియోజక వర్గంలోని అన్ని వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయనను కలిసి శాలువతో సన్మానించి పట్టణంలో నిలిచిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని మెట్‌పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ ఏ ఇస్లామియా అధ్యక్షుడు ఖుతుబొద్దిన్‌పాషా ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ఉర్దూ మీడియం పాఠశాల భవనం, షాదిఖానా, వెల్లుల్ల రోడ్డులోని ఖబ్రస్థాన్, వెంకట్‌రావుపేటలోని ఈద్గా, మసీదులలో నిలిచిన పనులను త్వరలో పూర్తి చేయాలని వినతి పత్రం ద్వారా ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే నిలిచిన అభివృద్ధి పనులను పూర్తి చేయిస్తాన్నన్నారు. మైనార్టీల ఆర్థికాభివృద్ధి కోసం సబ్సిడీ రుణాలు మంజూరు చేయిస్తాన్ననారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ సాదక్, సాజిద్, జావిద్, నయుం, అజార్, అఫ్రోజ్ రూహూఫ్ అలీమ్, యూసుఫ్, తోఫిక్, వాజిద్, మసూద్ అలీ, లాలా, మజీద్, పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థుల సమ్యలు పరిష్కరించాలి

మెట్‌పల్లి డిగ్రీ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పట్టణ శాఖ నాయకులు కోరారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు కల్పించుట, కళాశాల భవన నిర్మాణం పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే స్పందించి కళాశాలలోని సమస్యలను ప్రభుత్వం దృష్టి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని, నిలిచిన పనులను త్వరలోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తానన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి కాసిపాక అరవింద్, కార్యకర్తలు మణిదీప్, మనోజ్, సాయి తేజ, విద్యార్థులు పాల్గొన్నారు.